క్లుప్తంగా

అగ్నిప్రమాద బాధితులకు సాయం

దెందులూరు: అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయసహకారాలు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకుంటామని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి నాని అన్నారు. శనివారం కాశీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలను నాని పరామర్శించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఇచ్చిన రూ. 15 వేలు, నిత్యావసర వస్తువులను తోట సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అందచేశారు. రేషన్, ఆధార్‌కార్డులు, ఇంటి పట్టాలు సైతం దగ్ధమైనందున అగ్నిప్రమాద బాధిత కోటాలో ఇళ్ల నిర్మాణ మంజూరుకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌తో మాట్లాడారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ మెంబరు, గ్రామ కమిటీ అధ్యక్షులు పోకల రాంబాబు, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరీ రాజు, చల్లగోళ్ల తేజ, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, ఎంపీటీసీ సభ్యుడు పులిపాటి ఆనంద్, సొసైటీ అధ్యక్షులు కొలుసు గణపతిరావు, పార్టీ నాయకులు గొరిపర్తి శ్రీనివాస్, రాము, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వలిలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ ఏర్పాటు

దెందులూరు: కొవ్వలి ఉన్నత పాఠశాలలో నాడు-నేడు మనబడి పథకంలో భాగంగా ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్‌పై బైజూస్ ట్యాబ్స్ ఇంటర్నెట్ కనెక్షన్ మౌలిక సదుపాయాలు కల్పించారు. డ్యామేజ్ అయిన స్థానంలో కొత్త ట్యాబ్‌లు ఇచ్చారు. ప్రైవేటు స్కూల్స్ నుంచి జాయిన్ అయిన విద్యార్థుల సైతం కొత్త ట్యాబ్‌లు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మోనటరింగ్ ఆఫీసర్ సీహెచ్‌వీఎస్ రమేష్‌కుమార్, ఏలూరు జిల్లా నోడల్ అధికారి శ్రీహరి, యాక్టోరో సాఫ్ట్‌వేర్ టెక్నీషియన్ నందివర్ధన్, హెచ్ఎం ఎస్ఎస్ఎల్ వీజీ శర్మ ఉన్నారు.

చేబ్రోలులో బస్సుపాస్‌ల పంపిణీ

ఉంగుటూరు: మండలంలోని చేబ్రోలు బాలికల హైస్కూల్ విద్యార్థినులకు ఉచితంగా బస్సుపాస్‌లను తాడేపల్లిగూడెం డిపోమేనేజర్ వైఎస్ఎన్ మూర్తి అందజేశారు. పాఠశాలలోని 75 మందికి వీటిని అందించారు. బస్సుపాస్‌లు తయారీకి అయిన ఖర్చును ఎలిశెట్టి నానాజీ జ్ఞాపకార్థం సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి అందించారు. 2016 నుంచి బస్సు పాసుల ఖర్చును దాత పాపారావు బాబ్జి అందించడం అభినందనీయమని మూర్తి కొనియాడారు. కార్యక్రమంలో దాత పాపారావు బాబ్జి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు మనసాల నాగమణి పాల్గొన్నారు.

జోగన్నపాలెంలో స్పెషల్ ఆఫీసర్ తనిఖీలు

దెందులూరు: జోగన్నపాలెంలో శనివారం దెందులూరు మండల ప్రత్యేకాధికారి, మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధికారి ఎస్.కృపావరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌష్టికాహారం, రిజిస్టర్లు, అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలు తనిఖీ చేశారు. ప్రభుత్వం సమాజంలో ఎటువంటి అసమానతలు లేకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలి. సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలన్నారు.

భారీ వృక్షం కూల్చివేతను అడ్డుకున్న అధికారులు

భీమడోలు: స్థానిక సబ్‌రిజిస్టార్ కార్యాలయానికి ఎదురుగా పంచాయతీ స్థలంలో ఎందరికో నీడ నిస్తున్న ఓ భారీ వృక్షాన్ని ఓ వ్యక్తి కూల్చి వేతకు శనివారం ఉపక్రమించారు. రిజిస్టార్ కార్యాలయానికి వచ్చే కక్షిదారులు రావి చెట్టు నీడలో కూర్చుని సేదతీరుతున్నారు. అయితే సదరు వ్యక్తి తన ఇంటిపై కొమ్మలు పడి ఇల్లు పాక్షికంగా దెబ్బతింటుందని చెబుతున్నాడు. పంచాయతీకి చెందిన 50 ఏళ్ల నాటి వృక్షాన్ని ఆ వ్యక్తి నిబంధనలకు వ్యతిరేకంగా ఓ యంత్రం సాయంతో కూల్చి వేస్తుండగా గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్ ఆధ్వర్యంలో సిబ్బంది కూల్చి వేసే పనులను అడ్డుకున్నారు. అనంతరం గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్ సంబంధిత వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సంక్షేమ స్ఫూర్తి ప్రదాత వైఎస్సార్

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: ప్రజా సంక్షేమానికి స్ఫూర్తి ప్రదాతగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు ఆయన అభిమానులు పూలమాలలు ఘన నివాళులర్పించారు. బువ్వనపల్లిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి టీటీడీ బోర్డు మెంబర్ పెదబాబుతో కలిసి ఎమ్మెల్యే వాసుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, పెట్టుబడులు ఇలా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ఉండే వారని, నేడు ఆయన బాటలోనే నడుస్తూ ప్రజల మద్దతు కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సంకు శ్రీనివాసరావు, సర్పంచ్ కిలారి సత్యవతిరవిబాబు, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, అలుమోలు ఏసు, కోడూరి చంటి, అలుమోలు అంతిర్వేది, కోడూరి ముని, సత్తిరెడ్డి పాల్గొన్నారు. అలాగే అడవికొలను గ్రామంలో మాజీ ఎంపీపీ కొండా సంగయ్య, నిమ్మల మహాలక్ష్మిణరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పెదనింద్రకొలనుగ్రామంలో జెడ్పీటీసీ కోడే కాశి ఆధ్వర్యంలో పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిడమర్రు శాఖ సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో విజయవాడ, తాడేపల్లిగుడెం, తణుకు పట్టణాల్లో ఉన్న గుండె, ఊపిరితిత్తులు, కీళ్ల నరాలు, ఎముకలు, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించిన 12 మంది వైద్యనిపుణులు హాజరై 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ శిబిరాన్ని తొలుత ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైస్ ఎంపీపీ బండిరమణ విస్సాకు. ఎంపీటీసీ చినిమిల్లి నరిసంహమూర్తి, సొసైటీ అధ్యక్షులు దాట్ల శివ వర్మ, పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, దేవస్థానం చైర్మన్ కోడే ఆంజనేయులు పాల్గొన్నారు.

గణపవరంలో రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ

గణపవరం : గణపవరం సంతమార్కెటులో నూతనంగా ఏర్పాటుచేసిన రాజశేఖరెడ్డి విగ్రహన్ని స్థానిక ఎమ్మెల్యే పుప్పాలవాసుబాబు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు సుబ్బరాజు, ఎంపీపీ అర్ధవరం రాము, వైస్ ఎంపీపీ సలాది రత్నకుమారి, దండు రాము, ముర అలంకారం పాల్గొన్నారు.



నిడమర్రు: బువ్వనపల్లిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



గణపవరం: సంతమార్కెటు వద్ద రాజశేఖరెడ్డి విగ్రహం ప్రారంబించిన ఎమ్మెల్యే వాసుబాబు, టీటీడీ బోర్డుమెంబరు సుబ్బరాజు

రాజన్న ఆశయాల మేరకే జగనన్న పాలన

భీమడోలు: దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సుపరిపాలనను అందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని పొందారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని దివంగత సీఎం వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం వాడవాడలా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. బీమడోలు, అర్జావారిగూడెం, పాతూరు, గుండుగొలను, కోడూరుపాడు, దుద్దేపూడి, అంబర్‌పేట, వడ్లపట్ల కురెళ్లగూడెం, పూళ్ల, సాయన్నపాలెం, ఎంఎం పురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పాతూరు గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పూళ్ల, సాయన్నపాలెం గ్రామాల్లో పూళ్ల సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సాయన్నపాలెం పార్టీ అధ్యక్షుడు తాడి సుబ్బిరెడ్డి ఆర్థిక సాయంతో వందలాది మందికి పులిహార ప్యాకెట్లను అందించారు. భీమడోలు అర్జావారిగూడెం, ద్వారకానగర్‌లో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, జిల్లా నాయకులు వగ్వాల అచ్యుతరామారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సర్పంచ్ వెజ్జు బాలాజీ, పులిచర్ల వెంకట కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు గొండు చైతన్య పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు ఆయన విగ్రహాల వద్ద నివాళులర్పించారు. చేబ్రోలులో సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, మాజీ సర్పంచి కరణం బుజ్జి, ముత్తా బుజ్జి ఆధ్వర్యంలో, నారాయణపురంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షుడు బండారు నాగరాజు, గోలిరామారావు ఆధ్వర్యంలో, ఉంగుటూరు గ్రామంలో ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, నాయకులు మంద జయలక్ష్మి, రంగు వెంకటేశ్వరరావు, మారిశెట్టి సత్యనారాయణ, కాళ్ల శివాజీ ఆధ్వర్యంలో, వెంకట కృష్ణాపురంలో ఎంపీటీసీ సభ్యుడు పంతులు వెంకన్న, సచివాలయాల కన్వీనర్ చిన్నం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

పెదవేగిలో...

పెదవేగి: మండలంలో వైఎస్సార్ వర్ధంతిని శనివారం వాడవాడలా నిర్వహించారు. కూచింపూడిలో మెట్లపల్లి సూరి బాబు, గంగిరెడ్ల కృష్ణ ఆంజనేయులు, పెదవేగి సొసైటీ చైర్ పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో, పెదవేగిలో ఎంపీపీ తాతా రమ్య కుమార్, తాతా సత్యనారాయణ, పరసా పోతురాజు ఆధ్వర్యంలో, లక్ష్మీపురం పంచాయతీ దిబ్బగూడెం సెంటర్‌లో మేకా లక్ష్మణరావు, చోడిశెట్టి వెంకన్న, మేకా వసంత్ ఆధ్వర్యంలో, జానంపేట పంచాయతీలో మాజీ ఎంపీపీ చల్లా రమాదేవి, గ్రామ సర్పంచ్ చల్లా చక్రదరరావు, మాజీ సర్పంచ్ పంది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. విజయరాయిలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కొఠారు రామచంద్రరావు వైఎస్సార్ కాలం నాటి స్వర్ణయుగాన్ని స్మరించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బొమ్మారెడ్డి రామచంద్రారెడ్డి, పులగం వేణుగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ లేగల శివ పాల్గొన్నారు. అలాగే బాపిరాజుగూడెంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొఠారు రామచంద్రరావు, జిల్లా బీసీ సంఘ నేత ఘంటా ప్రసాదరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా శనివారం తెల్లవారుజామున బాపిరాజుగూడెం వెళ్లిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మహనేత విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నె బాబు రావు, సొసైటీ డైరెక్టర్ బొప్పన కృష్ణారావు, విజయరాయి సొసైటీ చైర్‌పర్సన్ పాలడుగు సత్యనారాయణ(పెదబాబు), బొప్పన రమేష్, వెంపాటి మురళి పాల్గొన్నారు.

వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి

పెదపాడు: మండలంలో వైఎస్సార్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అప్పనవీడులో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనకదుర్గాప్రసాద్, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ ఆధ్వర్యంలో, పెదపాడులో సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ ఆధ్వర్యంలో పెదపాడు బళ్ల రేవు తూము సెంటర్‌లోను, నాయుడుగూడెం ఎస్సీ ఏరియాలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, కొత్తూరు విమలారావు, రెళ్ల రమణ పాల్గొన్నారు. వట్లూరు రైల్వేగేటు సెంటర్‌లో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కలపర్రులో ఎంపీటీసీ కంభాల నాగరాజు, వేరే సాంబయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్సార్

దెందులూరు: డాక్టర్ వైఎస్సార్ పేదల పెన్నిధిగా సువర్ణ అధ్యాయాన్ని లిఖించారని శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని అన్నారు. శనివారం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. అక్కినేని శ్రీను, నాయకులు కామిరెడ్డి బాలు, మామిడి రాంబాబు పాల్గొన్నారు. జోగన్నపాలెంలో జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, నాగులదేవునిపాడులో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి ఆధ్వర్యంలో, పోతునూరులో ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ చైర్మన్ డీఎస్‌వీ ప్రసాద్ (బజ్జి) ఆధ్వర్యంలో, సోమవరప్పాడు వేమూరి జితేంద్ర, సర్పంచ్ నాగరాజు, సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య ఆధ్వర్యంలో, గోపన్నపాలెం, మసీదుపాడు, వేగవరం గ్రామాల్లో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి, వీరంకి సత్యనారాయణ, కొండేటి గంగాధర్ బాబు, మాగంటి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, గాలాయగూడెంలో గంటా కోటేశ్వరరావు, పెద్దిశెట్టి బసవయ్య, సొంగా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, మేదనరావుపాలెంలో సర్పంచ్ ఎం.దుర్గాకుమారిరాజు, మేడికొండ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. దెందులూరు డాక్టర్ వైఎస్సార్ జగనన్న బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లా ఈసీ మెంబర్ పోకల రాంబాబు, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, కొవ్వలి గ్రామంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మన రాము, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి, పెరుగ్గూడెంలో యలమర్తి రామకృష్ణ, యలమర్తి సత్తిబాబు, సర్పంచ్ రేవతి, చల్లచింతలపూడిలో సర్పంచ్ బయ్యగాని వెంకటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ కమ్మ నాగు, ముప్పవరంలో సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, ఉపసర్పంచ్ పత్తిపాటి ముకుందరావు, రామారావుగూడెం, మలకచర్ల గ్రామాల్లో పర్వతనేని రాజు, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, కొత్తగూడెంలో కోటిపల్లి సురేష్, సర్పంచ్ పరసా లక్ష్మిసుజాత, ఎంపీటీసీ పులవర్తి వరమణి పాల్గొన్నారు.



దెందులూరు: శ్రీరామవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



భీమడోలు: సాయన్నపాలెంలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం



ఉంగుటూరు: చేబ్రోలులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సొసైటీ అధ్యక్షుడు బాబ్జి



పెదవేగి: బాపిరాజుగూడెంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేత కొఠారు



పెదపాడు: అప్పనవీడులో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వైద్య, విద్య రంగాల్లో సేవలు సంతృప్తికరం



భీమడోలు సీహెచ్‌సీలో వివరాలు తెలుసుకుంటున్న టి.పూజ

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్య రంగాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల పని తీరు సంతృప్తికరంగా ఉన్నాయని అసిస్టెంట్ కలెక్టర్ టి.పూజ అన్నారు. భీమడోలు పంచాయతీలో ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు చేరుతున్న సేవలను పరిశీలించేందుకు నాలుగు రోజుల శిక్షణకు విచ్చేసిన ఆమె రెండో రోజైన శనివారం గ్రామంలో పర్యటించారు. పంచాయతీ నుంచి స్వయంగా నడుస్తూ పారిశుధ్య కార్యక్రమాలు, వాటి నిర్వహణను పరిశీలించారు. పంచాయతీ రోడ్డులో మురుగు డ్రెయిన్‌ను పరిశీలించి దోమలు ఉధృతి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. భీమడోలులోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఆమె పరిశీలించి అక్కడ తడి, పొడి చెత్తలను వేర్వేరు చేయడం వాటి ద్వారా పంచాయతీలకు వచ్చే ఆదాయం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌పేషెంట్లు, అవుట్ పేషెంట్లు వార్డులను సందర్శించి వారికి అందుతున్న సేవలను సూపరింటెండెంట్ సునీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.ఠాగూర్, ముళ్లగిరి జాన్సన్, రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల అందజేత

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి: కులం..మతం..పార్టీ భేదం లేకుండా అర్హులందరికీ సంక్షేమాన్ని అందించిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం సాయంత్రం గోపన్నపాలెం నుంచి రామశింగవరం రోడ్డు పనులకు పెదవేగి ప్రధానకూడలిలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాజన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అగ్రగామిగా నిలిపారన్నారు. భారతదేశ చరిత్రలో మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. సంక్షేమాన్ని గురించి మాట్లాడే అర్హత టీడీపీకి లేదని, అభివృద్ధి గురించి మాట్లాడితే పెదవేగి మండలం నలువైపులా రోడ్డు వేసింది తమ ప్రభుత్వమని చెప్పారు. కొప్పాక నుంచి భోగాపురం వరకు సీసీ రోడ్డు, అమ్మపాలెం, పెదకడిమి, వట్లూరు సీసీ రోడ్లు, ఏలూరు నుంచి చింతలపూడి, విజయరాయి సీసీ రోడ్డు, విజయరాయి నుంచి పెదవేగి రోడ్డు, జానంపేట నుంచి ఏడవ మైలు వరకు 14 కిలోమీటర్ల రోడ్డు, వంగూరు , కవ్వగుంటలో సీసీ రోడ్లు, పెదవేగి నుంచి పామాయిల్ ఫ్యాక్టరీకి రోడ్డు, రాట్నాలకుంట నుంచి కూచింపూడి కనక్టవిటీ రోడ్డు, చక్రాయిగూడెం నుంచి ధర్మారావుపేట వరకు, తాళ్ళగోకవరం రోడ్డు, ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం రోడ్డు వేసింది తమ ప్రభుత్వంలోనేనని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వివరించారు. ప్రస్తుతం రూ.3 కోట్ల రూపాయలతో గోపన్నపాలెం నుంచి రామశింగవరం వరకు గుంట లేకుండా నాణ్యతతో రోడ్డు వేసి, రెండు నెలలో పూర్తి చేస్తామని తెలిపారు. నాడు-నేడు పనుల్లో భాగంగా 202 పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు. ఆసుపత్రిల్లో నాణ్యమైన పరికరాలు అందించి, మండలానికి రెండు ఆసుపత్రులను మంజురూ చేశామన్నారు. బలివే వంతెన ఈనెల 15 తరువాత మంచి రోజు చూసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని, జగన్నాధపురం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మేక లక్ష్మణరావు, ఎంపీపీ తాతా రమ్య, జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ నాయకులు ఘంటా ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు గెడ్డం సుజాత పాల్గొన్నారు.



గోపన్నపాలెం నుంచి రామశింగవరం రహదారి పనులను శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

వ్యాయామ కళాశాలకు ఆర్థిక సాయం

దెందులూరు: సేవాభావం, విద్యాభివృద్ధి లక్ష్యంతో మావులేటి మధుసూదనరాజు ఫౌండేషన్ (గుండుగొలను) గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో శిక్షణ పొందుతున్న ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు రూ. 10 వేలు నగదును ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నత్తానియేలుకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దాతలను ప్రిన్సిపాల్ అభినందించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

దెందులూరు: స్థానిక సెయింట్‌మెరిస్ యూపీ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం దెందులూరు సీహెచ్‌సీ వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. బరువులను చూసి కార్డుల్లో నమోదు చేశారు. అనారోగ్య లక్షణాలను ప్రతి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. ఆహారపు అలవాట్లను చిన్నారులకు వివరించారు.